సామాజిక భవనాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సూచన ● హెచ్‌బీకాలనీలో కమ్యూనిటీహాల్, ఓపెన్ జిమ్ ప్రారంభం


పాదయాత్రలో చిన్నారిని పలకరిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


హెచ్‌బీకాలనీలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుషాయిగూడ: ప్రజల అవసరాల కోసం నిర్మించిన సామాజిక భవనాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, హెచ్‌బీకాలనీలో రూ. 50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్‌లను ఆదివారం స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన హయాంలో నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, అవన్నీ కళ్లముందు కనిపిస్తుయన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు. సామాజిక భవనంతో పాటుగా ఓపెన్ జిమ్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కమ్యూనిటీ హాల్‌ను మినీ ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు చంద్రమోహన్, బాలరాజు, నాయుడు, రాజేశ్, జగదీశ్వర్, కోటేశ్వరరావు, నరేందర్‌రెడ్డి, సాంబశివరావు, శ్రీనివాసరావు, వెంకటేశం, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కాటేపల్లి రవీందర్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వారాహిదేవి అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు..

హెచ్‌బీకాలనీ, తిరుమలనగర్, పోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో జరుగుతున్న వారాహిదేవి నవ రాత్రి ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, కృష్ణమూర్తి, తిరుపతి రెడ్డి, సమ్మని మురళీచారి, గుమ్మడి జంపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో భాగంగా ఆదివారం చిలుకానగర్ పెద్ద మసీదు లైన్, మార్కండేయ నగర్, చిలుకానగర్ గుట్ట, మల్లికార్జున గర్, శివాలయం, న్యూ రాంనగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలుషిత నీరు , లోప్రెజర్. వంగిన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆయా సమస్యలపై అధికారులతో సమీక్షించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, బిఎస్‌ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు భేతి సుమంత్‌రెడ్డి, చిలుకానగర్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి జగన్, వెంకటేశ్వర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, నేర్ధం భాస్కర్ గౌడ్, జల్లి మోహన్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ అంబేడ్కర్ భవన్‌లో నాచారం శ్రీ పూజ మల్టీస్పెషల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు పి.చంద్రశేఖర్, నాగార్జున. ఇన్‌చార్జి విజయ్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు పర్వాటీ వెంకట ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంగా అభివృద్ధికి పాటుపడాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: కాలనీవాసులు ఐక్యంగా ఉంటూ కాలనీని అభివృద్ధి చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్, చక్రిపురం లక్ష్మీప్రైడ్ కాలనీలో నిర్వహించిన కాలనీ వాసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తున్న లక్ష్మీప్రైడ్ కాలనీవాసుల తీరు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కాలనీలో సమస్యలపై మహిళలు చూపుతున్న చొరవ ఆదర్శనీయమన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, కాటెపల్లి రవీందర్‌రెడ్డి, గంప కృష్ణ, సారా అనిల్, వినోద్, వెంకటేష్‌గుప్తా, చందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు


భవానీనగర్ నూతన కార్యవర్గ సభ్యులు

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుక్క గణేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిండెట్ లుగా సురేష్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా నిర్మల, ఎండీ బాబు, కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిక్క నర్సింహ, కోశాధికారిగా యశ్వంత్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సిద్దేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా కృష్ణ.తిరుపతి, శ్రీనివాస్,రాజేష్. సలహాదారులుగా మణికంఠ, దామోదర్, క్విరాజ్ పన్వార్, చాంద్‌పాషా, జనార్దన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో కాలనీలోని సమస్యల సమస్య పరిష్కారానికి పాటు పడతానన్నారు,

శరవేగంగా ఆలయ పునర్‌నిర్మాణం


పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం పునర్‌నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతంగా చేస్తున్నామని, భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చి ఘనంగా పూజలు నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా, నాయకులు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త చక్రపాణిగౌడ్, బందారం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల ఆకాంక్షలు


మాట్లాడుతున్న రాగిడి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల ఆకాంక్షలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వాటిని పొందుపరిచేందుకు కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారంలోని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కార్యాలయంలో జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన ×కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం, తెలంగాణలో దాని ప్రభావం॥ అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలే తెలంగాణలో రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజా సమస్యలపై టీయూజేఏసీ నేతలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. కార్య క్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేడాల మల్లి ఖార్జున్‌గౌడ్, టీయూజేఏసీ కన్వీనర్ సదానందం, కో ఆర్డినేటర్ కనుకుంట్ల విజయ్‌కుమార్, జేఏసీ నేతలు గుర్రాల మల్లేష్, సురేందర్, సాయి రామ్, నరేష్, హరిబాబు. నర్సింగ్‌రావు, సతీష్, లింగస్వామి, సంజీవ, మోహన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణతోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు

ఉప్పల్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే ఆర్యవైశ్య జాతికి గుర్తింపు వచ్చిందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్తా అన్నారు. ఉప్పల్ ఎస్‌వీఎం గ్రాండ్‌లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్– ఐవీఎఫ్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు 33 జిల్లాలకు చెందిన వైశ్య సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య జాతి సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఫెడరేషన్‌కు 5 ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగ్రవాల్, ఐవీఎఫ్ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న పేద వైశ్య విద్యార్థులకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటున్నారని గుర్తు చేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రతి గుడి వద్ద జమ్మి చెట్లను నాటినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించి వారిని సన్మానించారు. అనంతరం పేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.


మొక్కలు నాటుతున్న ఫెడరేషన్ ప్రతినిధులు


పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న దృశ్యం

సైక్లింగ్‌తో కాలుష్య నియంత్రణ


అల్వాల్‌లో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

అల్వాల్: కాలుష్య నివారణకు సైక్లింగ్ దోహదం చేస్తుందని సైక్లింగ్ క్లబ్ ఆర్గనైజర్ బోగా విష్ణుమూర్తి అన్నారు. ఆదివారం ఆయన అల్వాల్ హిల్స్ నుంచి సైకిల్ సవారి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, ఇంధనం ఆదా చేయడం, కాలుష్య నియంత్రణతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు సైక్లింగ్ దోహదం చేస్తుందన్నారు.

క్లుప్తంగా...

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: అంజనేయనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లక్ష్మీనగర్(హుడా), గాయత్రీనగర్, ఆంజనేయనగర్, కేశవనగర్, సాయి మారుతీ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్‌టీఆర్ విగ్రహం, మెయిన్‌రోడ్డు, కేశవనగర్, మా గార్డెన్, రాఘవేంద్ర కాలనీ, అక్షయనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అంతరాయానికి స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

ఉప్పల్: హబ్సిగూడ 11 కేవీ రవీంద్రనగర్ కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం. 12.30 గంటల వరకు రవీంద్రనగర్, వీధి నంబర్ 1 నుంచి 5 వరకు, మహేశ్వరి నగర్, జెఎస్‌ఎన్ కాలనీ, సత్యనారాయణ స్వామి నగర్ తదితర ప్రాతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రామిరెడ్డి తెలిపారు.

11 కేవి సైంటిస్టు కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఎన్‌జీఆర్ఐ సబ్ స్టేషన్, పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సైంటిస్టు కాలనీ, నాగేంద్రనగర్, జహీర్ నగర్, సాయి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఆయన పేర్కొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆషాఢ మాసం పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఏడు గుళ్ల మహంకాళి దేవాలయంలో ఆదివారం ఆషాఢ మాసం పుజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా శాకంబరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వచ్చే ఆదివారం బోనాల పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శ్రావణ్‌కుమార్ ముదిరాజ్ తెలిపారు.

సత్యసాయి జయంతి సందర్భంగా హరితహారం


మొక్కలు నాటుతున్న దృశ్యం

రామంతాపూర్ : రామంతాపూర్ శ్రీ లలితా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సత్యసాయి 98వ జయంతిని పురస్కరించుకుని సేవా ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం రవికుమార్, రాష్ట్ర ప్రతినిధులు త్రిమూర్తులు, మిన్నారావు, శర్మ, రాములు, సోమశేఖర్, సంతోష్, నాయుడు, శ్రీనివాస్, హరిబాబు పాల్గొన్నారు.

బోనాల జాతరకు భారీ ఏర్పాట్లు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల జాతర ఏర్పాట్లపై గ్రామ పెద్దలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 30న వన భోజనాలు కార్యక్రమం నిర్వహించేందుకు గ్రామపెద్దలు అంగీకరించినట్లు వెల్లడించారు. ఆగస్టు 6న బోనాలు, 7న రంగం కార్యక్రమం ద్వార అమ్మవారి భవిష్యవాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పేద ప్రజలకు అండగా ఉంటాం



మల్లాపూర్: పేద ప్రజలకు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం అశోక్ నగర్‌లోని ఇందిరా మోమోరియల్ హైస్కూల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు, మహిళలకు గైనకాలజీ సంబంధించిన పరీక్షలు, గుండె, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లా డుతూ.. నియోజకవర్గంలోని ప్రజలకు వైద్యంతో పాటు ఎన్నో సేవా కార్య క్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కిమ్స్,సన్‌సైన్ ఆస్పత్రుల వైద్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్

కుషాయిగూడ: వర్షకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పురపాలక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం 10గం 10 నిమిషాల కార్యక్రమాన్ని ఆదివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, ఇంధిరనగర్ ఫేస్–1లో నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తికి గల కారణాలపై అవగాహన కల్పించారు. నిల్వఉన్న నీటిలో దోమలు ఎలా వ్యాప్తి చెందుతాయో ప్రయోగాత్మకంగా వివరించారు. వర్షకాలంలో ఇంటి ముందు నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. సంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పడి ఉండే కొబ్బరిబొండాలు, చిప్పలు, రోళ్లు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు డ్రై డేగా నిర్వహించుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధుల బారి నుంచి రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఎఫ్‌ఏ కనకరాజు, సిబ్బంది రామస్వామి, శ్రీహరి, వినోద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


వెంకటాపురం డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్

అల్వాల్: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు.'కాంగ్రెస్ హస్తం–ప్రజల నేస్తం 'పేరుతో ఆదివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురంలోని దినకర్‌నగర్ కాలనీలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల్లో రోడ్లు, మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ట్రాన్స్‌పారం సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, మంచినీళ్లు సమయానికి రావడం లేదని కాలనీ వాసులు నందికంటి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో 135 డివిజన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసులు, నాయకులు చంద్రశేఖర్, సీఎల్. యాదగిరి, ఎస్. అశోక్‌రెడ్డి, జి. కృష్ణగౌడ్, ప్రభాకర్, వై. శివకుమార్, టిఎస్. సంజయ్‌కుమార్, మీసన్‌మేరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అల్వాల్: ఓజోన్ హాస్పిటల్స్, అల్వాల్ యూనిట్, ప్రధానమంత్రి జన ఔషధి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మచ్చబొల్లారంలోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర వసతి గృహం స్వర్వేశ్వర గుట్ట ఏడు గుళ్ల వద్ద నిర్వహించి ఉచిత మెగా వైద్య శిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మనాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఓజోన్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రఘునాథ్‌రెడ్డి, ఏజీఎం వసుధ ఆధ్వర్యంలో 40 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి రోజు అల్వాల్ పరిసర ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ సత్య సాయి ప్రసాద్, ఓపెన్ ఎన్.జి.ఓ అధ్యక్షులు గోపు రమణారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ దీప్త గడ్డం, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ


గ్రీన్‌డే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

బోడుప్పల్: పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని విద్యాజ్యోతి హైస్కూల్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి అన్నారు. చెంగిచర్ల విద్యాజ్యోతి స్కూల్‌లో నిర్వహించిన గ్రీన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం మొక్కలు నాటి విద్యార్థులకు చంద్రయానంపై అవగాహన కల్పించారు. ×పర్యావరణాన్ని కాపాడతాం, ఎలక్ట్రానిక్ వస్తువులు చార్జింగ్ అయిన వెంటనే స్విచ్ఛాఫ్ చేస్తాం, విద్యుత్‌ను ఆదా చేస్తాం, ప్లాస్టిక్ వస్తువులను వాడమంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలా పనుల్లో నిర్లక్ష్యం తగదు


కాంగ్రెస్ భరోసా యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

రామంతాపూర్ : పెద్ద చెరువు నుంచి వచ్చే వరదతో ముంపు ప్రమాదం పొంచి ఉందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్ ప్రగతినగర్ నుంచి పలు బస్తీలు, కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భరోసా యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద నివారణకు చేపట్టిన ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తొమ్మిదేళ్ల టీఆర్‌ఎస్ పాలనలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడిందని, నాలాల పరిస్థితి భయంకరంగా మారిందన్నారు. కాలనీలు, బస్తీల్లో రహదారులు దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్ఎన్‌డీపీ నాలా పనులు నెల రోజుల్లోగా పూర్తి చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని అందుకు కార్యకర్తలు, నేతలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మేకల శివారెడ్డి, తౌఫిక్, సీనియర్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, మహ్మద్ రఫీక్, రఘుపతిరెడ్డి, గిరిబాబు, మురళిగౌడ్, శ్రవణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఉప్పల్; ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ గురువు పేరణి పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు స్మరణ నృత్యం అలరించింది. వినాయక కౌతం, బ్రహ్మ గద్యం, శబ్ద పల్లవి, భవానీ కౌతం, మహారాజ హంస, దేవి కైవారం , పంచభూతలింగ స్తుతి తదితర అంశాలను భార్గవ, శ్రీనర్తన, ఐశ్వర్య, నిమిష, యోచనల తదితరుల ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు శ్రవంతి, పద్మ కళాకారులను అభినందించారు.